తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

మంగళవారం 17 మార్చి 2026 | పేజీలు : 8

Follow :




## డ్రగ్స్ రహిత సమాజం కోసం

# ప్రతి ఒక్కరు పాటుపడాలి

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డ్రగ్స్ నేరాలపై అవగాహన : జిల్లా ఎస్పీ నరసింహం**

**తుంగతుర్తి మార్చి 16 (జనంసాక్షి)**
డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు, సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మహిళల భద్రత, డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాలపై తుంగతుర్తి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న , మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై ప్రజలకు విరివిగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు, నేర రహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరాల్లో చిక్కోద్దని హెచ్చరించారు. డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి ఈ ప్రాంతంలో చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, **మిగతా 7లో**

## మిషన్ భగీరథ నీళ్లు ఇలా..

# ప్రజలు తాగేది ఎలా?

- మిషన్ భగీరథ నీళ్లు కలుషితమవుతున్న పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు
- అసలే వేసవి కాలం.. కలుషితనీరు తాగి అనారోగ్యం పాలవుతున్న గ్రామస్తులు

**పి.ఏ.పల్లి,మార్చి 16(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలంలోని అంగడిపేట గ్రామంలో మిషన్ భగీరథ మంచి నీళ్లు కలుషితమై వస్తున్నాయని అంగడిపేట గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుద్ధమైన మరియు స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీళ్లను ప్రతి ఇంటికి నల్లాల ద్వారా ఇస్తున్న సంగతి తెలిసిన విషయమే. **మిగతా 6లో**



## ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

కలెక్టరేట్ లో వివిధ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



8లో



## ప్రజావాణి ఫిర్యాదులు తక్షణం పరిష్కారం చేయాలి

**దివ్యంగులకు,వృద్దులకు నెలలో చివరి శనివారం ప్రత్యేక ప్రజా వాణి**

**కలెక్టర్ బి.చంద్ర శేఖర్**

**నల్లగొండ ప్రతినిధి జనంసాక్షి :**
ఇకపై దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెల చివరి శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈనెల 28 నుండి ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి పీర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాల పై జిల్లా అధికారులతో సమీక్షించారు. అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ముందుకు వెళ్లాలని , ఈ వారంలో సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలకు చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పథకం కింద ఇంకా మొదలు పెట్టని పనులపై నివేదిక సమర్పించాలని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు రెగ్యులర్గా తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించాలని, పదవ తరగతి పరీక్షలు సవ్యంగా జరిగేలా మండల ప్రత్యేక అధికారులు చూడాలన్నారు. **మిగతా 9లో**

## మాడుగులపల్లి రెవెన్యూలో

# 'మట్టి' మాయాజాలం

**మాఫియాకు అధికారుల అండదండలు?**

**మాడుగులపల్లి తహసీల్దార్ కార్యాలయం మామూళ్ల మత్తులో ఉందా?**

**విలేకరులు మొత్తుకున్నా కదలని యంత్రాంగం!**

వార్తా లోపలి పేజీలో



# ఇరాన్ పై యుద్ధం ఆపాలి సిపిఐ



**సంస్థాన్ నారాయణపురం. మార్చు 16. (జనంసాక్షి):** ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, యుద్ధం వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందని, సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య అని అన్నారు. సోమవారం నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధం వల్ల ఇరాన్ లోని చమురు ,గ్యాస్ ఇతర ఆయిల్ నిక్షేపాలు ఇతర దేశాలకు ఉత్పత్తి నిలిచిపోవడం మూలంగా మనదేశంలో వంటగ్యాస్ ధర పెరుగుతుందని, రాబోయే రోజుల్లో పెట్రోల్ డీజిల్ ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని, ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినట్లు మన దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పని చేస్తున్నదని, ఆయన విమర్శించారు. భారతదేశ అలిన విదేశాంగ విధానాన్ని తుంగలో తొక్కి భారతదేశ సార్వ భౌమాధికారాన్ని అమెరికా అధ్యక్షుని పాదా ల వద్ద కేంద్ర ప్రభుత్వం పెడుతున్నదని ఎద్దేవ చేశారు ఒకపక్క గ్యాస్ కొరత లేదంటూనే మరొకపక్క కృతిమ కొరత సృష్టించి సామాన్య ప్రజానీకానికి గ్యాస్ అందుబాటులో లేకుండా పోయినదని బుకింగ్ చేసుకొని వారం రోజులు గడిచినా గాని రావడంలేదని, అదేవిధంగా హాస్టల్లో రెసిడెన్షియల్ స్కూల్ లలో కట్టెల పొయ్యి మీదనే స్కూల్ పిల్లలకు వంట కొనసాగిస్తున్నారని, తక్షణమే వారికి గ్యాస్ సరఫరా చేయాలని,అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించి సామాన్య ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య , కలకొండ సంజీవ రైతు సంఘం నాయకులు తోకల రాంరెడ్డి, పల్లె మల్లారెడ్డి, నల్లవెల్లి ముత్యాలు,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పొట్ట శంకరయ్య, సుర్వి నరసింహ, మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, భీమనపల్లి గాలయ్య, ఈద మల్లయ్య, బైకని రాజు, దుబ్బాక కిషన్, పందుల యాదగిరి, ఎర్రోళ్ల లింగయ్య, పల్లె గోపాల్ రెడ్డి, గడ్డం యాదగిరి, నాను తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలరే కార్మికుడైన వేళ

- స్వయంగా పారపట్టి, సిమెంటుతో గుంతలు పూడ్చిన సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు
- స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్న అభినందనలు




**ఖమ్మం రూరల్, మార్చి 16(జనంసాక్షి)** ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని చెబుతుంటారు. ఆ మాటకు వన్నె తెచ్చారు 28వ డివిజన్ సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28, 29వ వార్డులోనిమారుతీ నగర్ నుంచి వెంకటసుధ నగర్ వరకు రహదారిలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల వల్ల ఏర్పడిన గుంతలతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన కౌన్సిలర్ దండి రంగారావు సిపిఐ నాయకులు, యువజన సభ్యులతో కలిసి స్వయంగా పార పట్టి సిమెంట్, కంకరతో గుంతలను పూడ్చి ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగించారు. కౌన్సిలర్ స్వయంగా కార్మికుడిలా పని చేయడం చూసి స్థానికులు అభినందనలు తెలియజేశారు. అలాగే ఆయనతోపాటు సిపిఐ నాయకులు, యువజన సంఘం సభ్యులు చేసిన పనులపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల పక్షాన కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని నిర్వచనాన్ని నిజం చేసింది. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ సిపిఐ సెక్రటరీ, ఏఐవైఎఫ్ అధ్యక్షుడు వెంపటి రాము, మిరియాల నరుణ్ తేజ్, యువజన సంఘం సభ్యులు రెబగొండ్ల గోపి, చింతల ఉదయ్, చింతల బన్నీ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**నిబంధనల ఉల్లంఘన ప్రాణాల మీదకు తెచ్చింది**

# హాలియాలో చోటుచేసుకున్న వింత ఘటన..

**అతిగా ప్రయాణికులతో ఆటో నడిపిన డ్రైవర్? కాలువలో దూకి ఆత్మహత్యాయత్నం..**

**హాలియా, మార్చి 16 జనంసాక్షి:** హాలియాలో అతిగా ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదకరంగా ఆటో నడిపిన డ్రైవర్ కాలువలో దూకి ఆత్మహత్యకు యత్నించిన ఘటన చోటుచేసుకుంది. అయితే అప్రమత్తంగా స్పందించిన పోలీసు సిబ్బంది, స్థానికులు కలిసి అతడిని కాపాడారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం సుమారు 5.20 గంటల సమయంలో హాలియా పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు టీజీ 05 యు 6664 అనే నెంబర్ గల ఆటోను ఆపి పరిశీలించారు. ఆటోలో 16 మంది ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాద కరంగా నడుపుతున్నట్లు గుర్తించారు.ఆటో డ్రైవర్ చెల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాసుల రమేష్ (45)ను పోలీసులు ప్రశ్నించగా అతడు భయంతో సమీపంలోని నాగార్జునసాగర్ ప్రధాన కాలువలో దూకి ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే స్పందించిన పోలీసు సిబ్బంది, స్థానికులు అతడిని బయటకు తీసి కాపాడారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు.




# దేవరకొండ నియోజకవర్గ ఐ.ఎన్.టీ.యూ.సి సదస్సును జయప్రదం చేయండి



**కొండమల్లేపల్లి, మార్చి 16 (జనంసాక్షి):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ రాంజీరాంగా పేరు మార్చడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే కొత్త పేరును తొలగించి జాతీయ ఉపాధి హామీ పథకంగా ప్రకటించాలని మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిధులను నిర్వీర్యం చేయడంపై, బిజెపి ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామన్నారు. భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు వెంటనే రెన్యువల్ చేయాలని, పరిశ్రమలలో పర్మినెంట్ కార్మికులను తగ్గించి వారికి బదులుగా కాంటాక్ట్ కార్మికులను నియమించడాన్ని వ్యతిరేకిస్తూ వారికి సమాన పనికి సమాన వేతనం కొరకు పోరాటాలు చేస్తామన్నారు. మిషన్ భగీరథ స్కీమ్ వర్కర్స్, అంగన్వాడి, ఆర్డబ్ల్యూఎస్ వర్కర్స్ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్లకు దశలవారీగా వారికి న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చడం దేవరకొండ నియోజకవర్గంలో అన్ని అర్హత కలిగిన ఐ.ఎన్.టి.యూ.సి కార్మిక కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రాజీవ్ యువశక్తి లాంటి పథకాలు ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరడం జరిగింది. ఏప్రిల్ 4వ తేదీన ఐ.ఎన్.టి.యూ.సి. దేవరకొండ నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఐ.ఎన్.టి.యూ.సి. నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.ఎన్.టి.యూసి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ రెడ్డి, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు పొట్టేపాక మురళీకృష్ణ మాట్లాడుతూ మండలంలో ఉన్న సంఘటిత-అసంఘటిత కార్మికులందరూ భారీ ఎత్తున హాజరై ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఐ.ఎన్.టి.యూ.సి. సంఘం నిత్యం కార్మికుల పక్షాన పోరాడుతూనే ఉంటుందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను కార్మికులందరూ సంఘటితంగా ఎదిరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యూ.సి. జిల్లా కార్యదర్శి నారోజు సైదాచారి, దూదిమెట్ల యాదగిరి, కర్నెకంటి జంగాచారి, గడ్డం ఇదయ్య, కొండాపూర్ దాసు, జక్కుల బాలకృష్ణ, టేకులపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# హాలియాలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

**- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**

**- మురికికాలువల శుభ్రపరిచే పనులు , మంచినీటి ట్యాంకుల పరిశుభ్రత**

**హాలియా, మార్చి 16 జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా హాలియా పట్టణంలో సోమవారం విస్తృత పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో హాలియా పురపాలక సంఘం అధ్యక్షుడు చింతల చంద్రారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని వార్డుల్లో మురికికాలువల పూడిక తొలగింపు, రహదారుల పక్కన పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులు చేపట్టారు.

అదేవిధంగా పట్టణ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు మంచినీటి ట్యాంకుల పరిశుభ్రత కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.కొన్ని ప్రాంతాల్లో ఎక్కువగా పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు భారీ యంత్రాల సహాయంతో శుభ్రపరిచే పనులు నిర్వహించారు.ఈ సందర్భంగా పురపాలక సంఘం అధ్యక్షుడు చింతల చంద్రారెడ్డి, పదో వార్డు కౌన్సిలర్ సలహాదారు పిల్లి ఆంజనేయులు పదో వార్డులో జరుగుతున్న పనులను పరిశీలించి పురపాలక సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.





# వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో నిర్వాహకులు బెల్లంకొండ సాయికుమార్ గౌడ్,అనూష ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవర్షిత జ్యూస్ పాయింట్ ను ప్రారంభించి మాట్లాడారు.నాణ్యమైన సేవలను వినియోగదారులకు అందించి వారి ఆదరణను పొంది వ్యాపారంలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్ గౌడ్,నామ అరుణ, కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, శ్యాం ప్రసాద్, సురేష్ రెడ్డి, పూజిత, వర్షిత, బెల్లంకొండ బిక్షం,బెల్లంకొండ శ్రీనివాస్, వెంకన్న, సైదమ్మ, శ్రీనివాస్ గౌడ్, భిక్షం,అనిల్ గౌడ్, వెంకటేష్, సురేష్, వినయ్, అంజయ్య, ప్రణయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# త్రివేణిలో ఇఫ్తార్ విందు

**ఖమ్మం, (జనంసాక్షి) :** రంజాన్ మాసం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఇఫ్తార్ విందును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలో గల ముస్లిం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ సోదరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ముస్లిం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ఇఫ్తార్ ను ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయ మిత్రులు పరస్పరం ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అకాడమిక్ ఇంచార్జి ఎండి ముస్తఫా మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ఉపవాసం చేయడం ద్వారా మానవుల జీవితంలో ఆహార పదార్థాలకు ఆకలికి దప్పికకు ఉన్న ప్రాధాన్యతను తెలుసుకోవడం తద్వారా ధనవంతులైన వారు పేదవారికి రంజాన్ తోఫా రూపంలో సహాయం చేయడం కోసం ఈ పండుగను ఆచరిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్ పోర్ట్ ఇన్చార్జ్ సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**మధిర, మార్చి 16 (జనంసాక్షి):** మధిరలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపంలో కళ్యాణ మండప అధ్యక్షులు శ్రీ కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మండప అధ్యక్షులు కురువెళ్ల కృష్ణ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను వివరించారు. పలువురు ఆర్యవైశ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలోశ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు దాచేపల్లి ముత్యాలరావు, వనమా వేణుగోపాలరావు(సూరి), చారు గుండ్ల నరసింహమూర్తి, పల్లపోతుల ప్రసాదరావు, కుంచం కృష్ణారావు మిరియాల రమణ గుప్త,పుల్ల ఖండం చంద్రశేఖర్, కపిలవాయి జగన్మోహన్రావు, చేదే రామకోటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాస రావు , కొత్త మాసు వెంకటేశ్వరరావు,గార్లపాటి సత్యనారాయణ,దొడ్డ శ్రీనివాసరావు, నరసింహారావు ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## సీహెచ్సీలో ముమ్మరంగా హెచ్ పి వీ వ్యాక్సిన్

**బూర్గంపహాడ్ మార్చి 16 (జనంసాక్షి)** భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ సీహెచ్ సి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)లో హెచ్ పి వీ (గర్భకోశ ముఖద్వార క్యాన్సర్) నివారణ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా చేపట్టారు. ఈనెల 8న ప్రారంభమైన ఈ వ్యాక్సిన్ కార్యక్రమంలో భాగంగా 14 ఏళ్లు దాటిన ఆడపిల్లలకు నివారణ వ్యాక్సిన్ ను అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో వ్యాక్సిన్ కోసం 535 మందిని గుర్తించామని, పిల్లలకు పరీక్షలు, ఎండల కారణంగా ప్రతిరోజూ కొద్దిమందికే వ్యాక్సిన్ వేయిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ వ్యాక్సిన్ కార్యక్రమం 60శాతం పూర్తయిందని తెలిపారు. ఇప్పటికే ఈ కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, అధికారుల ద్వారా విస్తృతంగా ప్రచారం జరిగిందన్నారు. అనంతరం వైద్యం పొందుతున్న రోగుల వార్డులోకి వెళ్లి యోగక్షేమాలు, ఆరోగ్యస్థితిని అడిగి తెలుసుకొని వారి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పరశురాం పరివార్ రాష్ట్ర అధ్యక్షుడికి బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డు



**బూర్గంపహాడ్ మార్చి 16 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకకు చెందిన పరశురాం పరివార్ హిందూ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ముత్తవరపు రాజశేఖర్ ను తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమి(బీఎస్ఏ) బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డుతో సత్కరించింది. ఈ అవార్డును బీఎస్ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి యు.సుబ్రమణ్యం చేతులమీదుగా అందుకున్నారు. గత ఫిబ్రవరిలో పరశురాం పరివార్ హిందూ సంస్థ నుంచి చేసిన సేవలకు మొదటిగా హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నుంచి సేవారత్న అవార్డు రాగా తాజాగా బహుజన సాహిత్య అకాడమీ నుంచి బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డును దక్కించుకోవడం ఆనందంగా ఉందని ముత్తవరపు అన్నారు. 8 ఏళ్లుగా చేస్తున్న సేవలకు గుర్తుగా ఈ అవార్డు దక్కడం ఎంతో గౌరవంగా ఉందని భవిష్యత్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తానన్నారు.

## సమస్యలపై సర్పంచికి వినతి పత్రం అందజేసిన బిజెపి



**వలిగొండ, మార్చి 16 (జనంసాక్షి):** బిజెపి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కోతులు,కుక్కలు నుండి ప్రజలకు విముక్తి, ప్రభుత్వ ఆసుపత్రిలో రేబిస్ వాక్సిన్ అందుబాటులో ఉంచాలని, 24 గంటలు వైద్య సదుపాయం కల్పించాలని స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి కి కోరుతూ వినతిపత్రం ఇయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బంధారపు లింగస్వామి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంగదరి దయాకర్,బీజేపీ వార్డు సభ్యులు మైసోళ్ల రామనర్సు, దంతూరి అరుణ్ ,బీజేపీ మండల కార్యదర్శులు కీర్తి వెంకటేష్, మైసోళ్ల మత్సగిరి,బీజేవైయం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్,బీజేపీ నాయకులు పాతకోట నరేష్, ఎర్రబోలు జంగయ్య, సోమ శ్రవణ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

## తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

బూర్గంపహాడ్ మార్చి 16 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఇరాన్పై ఇజ్రాయిల్ అమెరికా దాడులు నిలుపుదల చేయాలని, యుద్ధాల వల్ల దేశంలో పెరిగిన నిత్యావసర వస్తువుల్లో భాగమైన గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని, గ్యాస్ ధరల కారణంగా సామాన్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీటీ సమ్మయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అలవాల సీతారామిరెడ్డి, మండల నాయకులు సిద్ధారపు సుబ్బారెడ్డి, ముదిగొండ బాలకృష్ణ, బలరాం, కూరపాటి దాసు, కుంజా నాగరాజు, సింగబోయిన వెంకటేశ్వర్లు, సోయం విజయబాబు, కొమరం రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులుగా అలరించిన విద్యార్థులు

## దుబ్బాక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**రామన్నపేట, మార్చి 16 (జనంసాక్షి):** మండలంలోని దుబ్బాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా, నాయకులు, అధికారులుగా ఒకరోజు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ పాత్రలతో అలరించారు. కలెక్టర్ గా రావుల శివరాం, ప్రధానోపాధ్యాయులుగా గుండాల వైష్ణవి, విద్యాశాఖ మంత్రిగా అక్షయ, ఎమ్మెల్యే గా కంబాలపల్లి నిత్యశ్రీ, డీఈఓ గా దాసరి కాలేబ్, ఎమ్మార్వో గా మద్దెగళ్ళ నిహారిక, ఎంఈఓ శ్రీనిత్య, సర్పంచ్ గా సింగారపు హర్షవర్ధన్ లు తమ తమ బాధ్యతలను నిర్వర్తించి ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులు గ్రామ సర్పంచ్ గట్టు నర్సింహ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొలను లలిత మాట్లాడుతూ విద్యార్థులైన మీరు గొప్ప పౌరులుగా ఎదిగి దేశానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, అందుకు విద్యే గొప్ప పునాది బాగా చదువుకుని అందరు ఉన్నత స్థితికి చేరాలని హితబోధ చేశారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండాల రమేశ్, ఏ ఏ పీ సి చైర్మెన్ తుమ్మల పల్లవి, ఉపాధ్యాయులు పి. రేణుక, డి. ధనమ్మ, సిహెచ్. రవి, వాలంటీర్లు సుస్మిత, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# శిలలను సైతం కరిగించగల శక్తి సంగీతానిది

## సంగీతాన్ని ప్రోత్సహించడంలో, అభిమానులకు అందించడంలో సుధాబ్యాంక్ ముందంజ

### త్యాగ శ్యామ దీక్షిత ఆరాధనలో సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్



**సూర్యాపేట (జనంసాక్షి):** శిలలను సైతం కరిగించగల శక్తి సంగీతానికి ఉందని, అలాంటి సంగీతాన్ని ప్రోత్సహించడంలో సంగీత ప్రియులకు అందించడం లో సుధా బ్యాంక్ ఎల్లప్పుడు ముందుంటుందని సుధా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అన్నారు. ఆదివారం రాత్రి జిల్లా కేంద్రం లోని సుధా బ్యాంక్ ఆడిటోరియం లో కర్ణాటక సంగీత త్రయం ఆరాధన ఉత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ ఎన్నో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తన గానాన్ని వినిపించిన ప్రపంచ ప్రఖ్యాత గాయకులు మోదుమూరి సుధాకర్ త్యాగ శ్యామ దీక్షిత ఆరాధన ఉత్సవంలో గానం చేయడం మనందరి అదృష్టం అన్నారు. సుధా బ్యాంక్ సంగీతాన్ని, సాహితి ప్రియులను గుర్తించి గౌరవించడంలో వారి ప్రతిభను వెలికి తీయడంలో ఎప్పుడు ముందుంటుందన్నారు. సుధా బ్యాంక్ వార్షికోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను ఆనవాయితీగా నిర్వహిస్తు శాస్త్రీయ సంగీత గొప్పతనాన్ని గుర్తు చేస్తుందన్నారు. కర్ణాటక సంగీత త్రయం ఆరాధనోత్సవంలో భాగంగా త్యాగ శ్యామ దీక్షిత ఆరాధన ఉత్సవాన్ని ప్రముఖ సంగీత విద్వాం సులు ఎన్సీఆర్ సంగీత పరిషత్ ఎన్సిఆర్. రంగాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రముఖ సంగీత విద్వాంసులు ఎన్సీ రంగాచార్యులు, గాయకులు మోదుమూరి సుధాకర్, వయోలిన్ ఎన్ సి. మాధవ, మృదంగం అరవింద్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో జె. శశిధర్, డీఎస్వీ శర్మ, కక్కిరేణి చంద్ర శేఖర్, తోట శ్యాం ప్రసాద్ బోనగిరి భాస్కర్ ,ఏపూరి శ్రవణ్ కుమార్, శర్మ ,కొత్త మల్లికార్జున్, మేనేజర్లు రవీందర్ రెడ్డి, సైదులు, అంజన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, మధు, అంజన, గుండా ఉపేందర్, విద్యాసాగర్ ,కృష్ణ, సంగీత అభిమానులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా సౌకర్యాలు మెరుగుపరచడమే తమ లక్ష్యం

## కోయలపాడు సుందర్ నగర్ లో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన పందిరి మారయ్య



**మాడుగులపల్లి, మార్చి 16 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కోయలపాడు గ్రామ పరిధిలోని సుందర్ నగర్ లో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఉపాధి హామీ పథకం నిధుల నుండి మంజూరైన రూ. 10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ పందిరి మారయ్య సోమవారం ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పందిరి మారయ్య మాట్లాడుతూ సుందర్ నగర్ వాసుల చిరకాల వాంఛ అయిన సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడం సంతోషకరమని అన్నారు. గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడమే తమ లక్ష్యమని, పనుల్లో నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ నిధులతో గ్రామంలోని మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వణాకర్, ఉపసర్పంచ్ కరుణాకర్ రెడ్డి, వార్డు సభ్యులు లింగయ్య, అన్నపూర్ణ, పందిరి ముత్తమ్మ పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ కట్ట కృష్ణారెడ్డి, మల్లయ్య, ఎల్లయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది రవికుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్‌తో అనేక ప్రయోజనాలు



**సూర్యాపేట (జనంసాక్షి):** సోలార్ విద్యుత్ ను వినియోగించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని పోర్ట్ ఈవి సోలార్ కంపెనీ సీఈవో మోహన్, డైరెక్టర్ కల్పనాదేవి అన్నారు. సోలార్ ను ఉపయోగించి విద్యుత్ బిల్లును ఆదా చేసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కొత్త మార్కెట్ సమీపంలో సూర్యాపేట డీలర్ భూక్య సంజీవ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోర్ట్ ఈవి సోలార్ ఆఫీస్ ఓపెనింగ్ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇంటి పైకప్పు పై సోలార్ రూఫ్‌టాప్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కరెంట్ బిల్లులను ఆదా చేయవచ్చని అన్నారు. పగటిపూట సూర్యరశ్మి నుండి స్వంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటూ అదనపు శక్తిని గ్రిడ్‌కు విక్రయించి ఆదాయం పొందవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 78000 సబ్సిడీ కూడా ఇస్తుందని తెలిపారు. అలాగే 20 లక్షల రూపాయల ఫ్రీ ఇన్సూరెన్స్ కూడా లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిడమర్తి కీర్తి లవణ్, మాజీ కౌన్సిలర్స్ సుంకరి శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, నాయకులు నున్న రవికుమార్, నారాయణ, మస్తాన్ సాయి శ్రీకర్ రెడ్డి లింగయ్య నాయక్, అర్చకులు చిలకమర్రి శ్రీనివాసచార్యులు, అనిత, కృష్ణ, ప్రసాద్, రవి, నాయక్, మహేష్, సైదులు, భరత్, శ్రీనివాస్, నాగమణి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చడులో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్



**చంద్రుగొండ, మార్చి 16( జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని వెంటనే ప్రజలకు మాయమాటలు చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చంద్రుగొండ భాజపా అధ్యక్షులు నల్లమోతు రఘుపతిరావు విమర్శించారు. సోమవారం భాజాపా ఆధ్వర్యంలో ఆరుగారిటీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ సందర్భంగా తహసిల్దార్ సంధ్యారాణికి వినతి పత్రాన అందజేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్లు ఏర్పాటు చేస్తానని హామీ ఏమైందని ఉద్యోగ నోటిఫికేషన్లు ఏమయ్యా అని వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు పెంచుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆఖరికి మహిళలకు 2500 ఇస్తామని చెప్పి అది కూడా నెరవేర్చలేని పరిస్థితిలో ఉందని కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాల కింద తులం బంగారం ఇస్తామన్నారని ఇన్ని రకాలుగా ఆశలు పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు భోగి కృష్ణా జిల్లా కౌన్సిల్ మెంబర్ గుగులోతు రాజేష్ ప్రధాన కార్యదర్శి భూక్యరాంపండు యువమోర్చా అధ్యక్షులు వేణు బిజెపి నాయకులు రాయల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశంపై భాజపా ఆగ్రహం

**చంద్రుగొండ, మార్చి 16( జనంసాక్షి ):**



చంద్రుగొండ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో హోలీ పండుగ నాడు గుర్తుతెలియని వ్యక్తి లోనికి ప్రవేశించి బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు భాజపా నాయకులు ఆశ్రమ పాఠశాలకు చేరుకొని విద్యార్థుల నుండి సమాచారాన్ని సేకరించారు. ఆశ్రమం పాఠశాలకి గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశం పట్ల అధికారుల నిర్లక్ష్యం కనబడుతుందని ఇటువంటి చోటు చేసుకోకుండా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని భాజపా మండల అధ్యక్షుడు రఘుపతిరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ భాజపా మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య మోహన్ నాయక్ రాంపండు రాజేష్ వేణు తదితరులు ఉన్నారు.



## ఆలస్యంగా వచ్చిన అధికారులపై మండి పడ్డ తహసిల్దార్..

○ నిర్ణీత సమయానికి హాజరు కావడంలో విఫలం..

○ ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం తగదని హెచ్చరిక..

**మణుగూరు, మార్చి 16 (జనంసాక్షి):** మండల కేంద్రంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి పలువురు అధికారులు ఆలస్యంగా హాజరుకావడంపై తహసిల్దార్ అద్దంకి నరేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు నేరుగా వినేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమాన్ని అధికారులు నిర్లక్ష్యంగా తీసు కోవడం తగదని స్పష్టం చేశారు.గ్రీవెన్స్ డే అనేది సామాన్య ప్రజలకు అత్యంత కీలకమైన వేదికని, నిర్ణీత సమయానికి అందరూ తప్పనిసరిగా హాజరు కావాల్సిం దేనని తహసిల్దార్ హెచ్చరించారు. ఇకపై ఇలాంటి ఆలస్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకొని, సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలగకుండా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. మణుగూరు మండలంలో రెండు ఫిర్యాదులు స్వీకరించారు. గ్యాస్ సిలిండర్లు, వితంతు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల, ల్యాండ్ అంతర్గత రహదారులు తదితర అంశాలపై దరఖాస్తు చేసుకున్నారు వాటిని సంబంధిత అధికారులు త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

# చారిత్రాత్మక పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు నేటితో మూడేళ్లు

## కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



**మధిర, మార్చి 16 (జనంసాక్షి) :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడం కోసం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పేరుతో 109 రోజులు పాదయాత్ర చేసి నేటికీ మూడు సంవత్స రాలు పూర్తవుతున్న సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ 2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని బజారహత్నూర్ మండలం పిప్పిరి గ్రామం నుంచి సీఎల్పీ నాయకుడిగా ప్రారంభించిన పాదయాత్ర, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు 1364 కిలోమీటర్లు సాగిందన్నారు. ఈ ప్రయాణం కాంగ్రెస్ పార్టీపై నమ్మకం, విశ్వాసం, భరోసా పెంచి తెలంగాణలో ప్రజల ప్రభుత్వం ఏర్పడేందుకు మార్గం సుగమం చేసింది అన్నారు. పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, సమస్యలు ప్రత్యక్షంగా చూసిన సందర్భంలో ఇచ్చిన హామీలే నేడు సుపరిపాలనకు తొలి అడుగులుగా మారాయి అన్నారు. ఈ రోజు ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం కొలువుదీరింది. నాడు పాదయాత్రలో ఏ కష్టాలనైతే కళ్లారా చూశారో, ఏ సమస్యలనైతే డైరీలో రాసుకున్నారో వాటన్నింటికీ పరిష్కారం చూపడమే నేడు భట్టి ఏకైక లక్ష్యం. మన వనరులు మనకే దక్కాలి, మన ఆదాయం మన పేదలకే చేరాలి. తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతూనే, అట్టడుగున ఉన్న ప్రతి మనిషికి సంక్షేమ ఫలాలు అందించటం కోసమే భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం



**కోదాడ, మార్చి 16 (జనం సాక్షి):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు విమర్శించారు. సోమవారం కోదాడ తహశీల్దార్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి వంటి పథకాలు ఇప్పటికీ అర్హులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన రెవెన్యూ సదస్సులతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్లు, గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం వల్ల విద్యార్థులు, యువత నష్టపోతున్నారని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కోదాడ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఎడ్లపల్లి వెంకట నరసయ్య, జిల్లా కార్యదర్శి ఎరగాని కళావతి, ఎరగాని రాధాకృష్ణ, రెడ్డి బోయిన జ్ఞానేంద్ర, మేకల నాగరాజు, ఎడ్లపల్లి రామారావు, వనం నాగేశ్వరావు, ఒంగోలు పిచ్చయ్య, కనుమర్లపూడి శ్రీహరి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల

# పరిష్కారానికి కృషి చేయాలి

### సామినేని సన్మాన కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దీప్తి

**మధిర, మార్చి 16 (జనంసాక్షి):** జనం మన్ననలు పొందగలిగిన వారే నిజమైన నాయకులు అని,ప్రజా ప్రతినిధులు అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చీపురుపల్లి దీప్తి అన్నారు.సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు బంజారా కాలనీ శాఖ డిపాజిట్ల సేకరణలో భాగంగా ఇల్లందులపాడు వెళ్లిన బ్యాంక్ మేనేజర్ దీప్తి ఇటీవల మధిర మున్సిపాలిటీకి చైర్మన్గా నియమితులైన సామినేని సుజాత రామనాధాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుజాతని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.లాగే సామినేని సుజాత గెలుపులో కీలక భూమిక పోషించిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరావు అని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మేనేజర్ దీప్తి మాట్లాడుతూ, మధిర మున్సిపాలిటీకి మెరుగైన సేవలు అందించాలని చైర్మన్ సామినేని సుజాతని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు మేనేజర్,బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## వేసవి నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

### రాంరెడ్డిపల్లి సర్పంచ్ లపంగి నర్సింహా

**మర్రిగూడ, మార్చ్ 16 (జనంసాక్షి)** వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాంరెడ్డిపల్లి సర్పంచ్ లపంగి నర్సింహా అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగు నీటితో పాటు స్థానిక నీటిని సైతం పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నేటి నీటి పొదుపే రేపటి భవిష్యత్ కార్యాచరణకు ముందు చూపవుతుందన్నారు. నీటి వినియోగంలో ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నజీరా వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు ధర్వేశిపురం ఎల్లమ్మ ఆలయం వద్ద వేలం పాటలు



**కనగల్లు, మార్చి 16 (జనంసాక్షి)** ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఒక సంవ త్సరం కాలం పాటు (2026-2027) తలనీలాల సేకరణ, చీరలు వడి బియ్యం, సేకరణకైదుకాణములు నడుపు కొనుటకుగాను నేడు ఆలయ ఆవరణలో టెండర్ కం వేలం పాటలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. తల నీలాలు సేకరించుకొను హక్కు కై 2 లక్షల డిపాజిట్ ను, టెండర్ షెడ్యూల్ ధర 1వేయి, చీరలు, ఒడి బియ్యం సేక రించుకొని హక్కుకై 2, లక్షల డిపాజిట్, టెండర్ షెడ్యూల్ ధర 1 వేయి లను నగదు రూపంలో కానీ ఏదేని ఆన్లైన్ జాతీయ బ్యాంకు ల లో డిడిలను తీసి ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన టెండర్ బాక్సులు వేయాలని తెలిపారు.

## అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలి

### గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



**పెద్దవూర మార్చి 16 (జనంసాక్షి):** పెద్దవూర మండల కేంద్రంలో యాదవుల ఆరాధ్యాదైవం గంగమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ గంగమ్మతల్లి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకోవడం జరిగింది. వారి వెంట పెద్దవూర మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రవి నాయక్ మండల యూత్ అధ్యక్షులు మెండే సైదులు యాదవ్ పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్ చలకుర్తి సర్పంచ్ సల్ల అంజిరెడ్డి నాయనవానికుంట తండా సర్పంచ్ రమావత్ వినోద్ చింతపల్లి ఉప సర్పంచ్ జానపతి ఎల్లయ్య యాదవ్ నాయన వాణికుంట తండా ఉపసర్పంచ్ నడ్డి నాగరాజు యాదవ్ తుంగతుర్తి ఐదవ వార్డ్ మెంబర్ నడ్డి నరేష్ యాదవ్ గార్లపాటి హేమంత్ లింగంపల్లి ఏడుకొండలు కాంసాని వంశీ జూపల్లి మధు చల్ల సాంబయ్య సీతారాం శర్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవకు గౌరవం

## అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి నియామకం



**ఖమ్మం, మార్చి 15 (జనంసాక్షి):** అయ్యప్ప భక్తి, సేవా తపనకు ప్రతీకగా నిలిచిన ఖమ్మం జిల్లా వాసి తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. అయ్యప్ప, భవాని, శివ మాలధారులకు సేవ చేయడమే జీవిత ధ్యేయంగా భావించిన ఆయనకు ఈ గౌరవ పదవి దక్కడం జిల్లావాసుల్లో ఆనందాన్ని నింపింది. గత 17 సంవత్సరాలుగా నిరంతరంగా ప్రతి సంవత్సరం 80 రోజులపాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అయ్యప్ప భక్తులకు సేవలందిస్తున్న రాంప్రసాద్ గురుస్వామి గారు సేవా మార్గంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ తన ప్రతిజ్ఞను నిలబెట్టుకుంటూ మాల ధారులందరికీ అన్నదానం అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.ఈ సందర్భంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే మాట్లాడుతూ సేవాభావం, భక్తి పరాయణత కలిగిన వ్యక్తిని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది సాధారణ ఎన్నిక కాదని, స్వయానా అయ్యప్ప స్వామి అనుగ్రహంతో జరిగిన ఎంపికగా భావిస్తున్నామని పేర్కొన్నారు. రాంప్రసాద్ గురుస్వామి భవిష్యత్తులో మరింత మంది భక్తులకు సేవ చేసే దిశగా సంస్థను ముందుకు తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సీమ నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అయ్యప్ప భక్తులకు ప్రతి సంవత్సరం నిత్య అన్నదానం నిర్వహిస్తున్న రాంప్రసాద్ గురుస్వామి లాంటి సేవా తపన కలిగిన వ్యక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించడం తెలంగాణకు గర్వకారణమని అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమితిని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవ సలహాదారు పగడాల కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయునిగా సేవలందించి పదవీ విరమణ అనంతరం అయ్యప్ప నామస్మరణలో నిత్యం లీనమై మాలధారుల సేవలో నిమగ్నమై ఉన్న రాంప్రసాద్ గురుస్వామి గారు నిజమైన సేవా మూర్తి అని కొనియాడారు. వందలాది మంది భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ అందరినీ సేవలో భాగస్వాములను చేయడం ఆయన గొప్పతనమని పేర్కొన్నారు. రాంప్రసాద్ గురుస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా పగడాల కిషోర్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి జాతీయ అధ్యక్షులు రాజ్ దేశపాండే, వాసు గురుస్వామి, నాగ రమాచారి, కట్టా నరసింహారావు, యాసా దీపా, చండీప్రియా, గోపాలరెడ్డి, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోండి

**ఖమ్మం, (జనంసాక్షి) :** విద్యా సంవత్సరం పూర్తికాకముందే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు 2026?27 విద్యా సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం లేదని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇటికాల రామకృష్ణ విమర్శించారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందస్తు అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో మదుపల్లి లక్ష్మణ్, బుర్ర మనోజ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ



**ఖమ్మం, (జనంసాక్షి) :** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ. 8,500 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరింది. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని పేర్కొంది. రాబోయే బడ్జెట్‌లో విద్యకు సరిపడా నిధులు కేటాయించకపోతే ఉద్యమాలు చేపడతామని జిల్లా అధ్యక్షుడు వి.రాజు, కార్యదర్శి టి.ప్రవీణ్ హెచ్చరించారు.



## వంగాలగూడెంలో గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

**హాలియా, మార్చి 16 జనంసాక్షి:** నిడమనూరు మండలం వంగాలగూడెం గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు నిర్వహించిన గంగమ్మ తల్లి జాతరలో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి జాతరలో పాల్గొని వారి అభివృద్ధి, శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు బొల్లం రవి, మాజీ మండల పరిషత్ ప్రాంత సభ్యుడు బత్తుల నరేందర్, మాజీ గ్రామ సర్పంచ్ కొండ జానయ్య, ఉప సర్పంచ్ సింగం బిక్షం, సింగం నాగరాజు, ఆవుల వెంకన్న, పండ్ల ఉపేందర్, కన్నెబోయిన ఆనంద్, కురువేణి నర్సింహ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మినీ క్రీడా మైదానంలో విద్యార్థులతో భగత్ కుమార్ ముచ్చట

**హాలియా, మార్చి 16 జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో నాలుగో తరగతి ప్రవేశాల కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ఎంపికలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ ముచ్చటించారు. హాలియా పట్టణంలోని మినీ క్రీడా మైదానంలో శారీరక విద్యా ఉపాధ్యాయుడు వెంకట్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఆయన కలుసుకుని వారి అభ్యాసం, సాధన గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేసి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. క్రీడలలో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను అభినందించి వారికి ప్రోత్సాహం అందించారు.





## కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వెంటనే గ్యాస్ రేట్లను తగ్గించాలని సిపిఐ పార్టీ డిమాండ్

**చింతలపాలెం(జనంసాక్షి)** ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ యుద్ధ వాతావరణను నివారించాలని అలాగే పెరుగుతున్న నిత్య అవసరం వస్తువుల ధరలతో పాటు గ్యాస్ ధరలు పేదలపై భారం తగ్గించాలని డిమాం డ్ చేస్తూ చింతలపాలెం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ అధిక సంఖ్యలో నిరసన కార్యక్ర మం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా సమైక్య అధ్యక్షురాలు సృజన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతరాల రవి,శాఖ కార్యదర్శి గంధం మంగయ్య,మాజీ సర్పంచ్ గోనె లక్ష్మీ అంకయ్య,అబ్దుల్ భాష,సత్యనారాయణ, తాళ్లూరు సత్యం, శ్రీనివాస్ రెడ్డి,రామారావు, అంకరాజు, నాగేశ్వరావు, వెంకటి, మధురెడ్డి ,వీరయ్య,శీను,బాలు,యలమంద మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీళ్లు ఇలా.. ప్రజలు తాగేది ఎలా?

గత్యంతరం లేక కలుషితమైన మిషన్ భగీరథ నీళ్లు తాగి విష జ్వరాల బారిన పడి ఆసుపత్రి వెళ్లాల్సి వసుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. మిషన్ భగీరథ వాటర్ సరఫరా పై ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేకపోవడమే మిషన్ భగీరథ నీళ్లు కలుషితంగా రావడం కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.వేసవి కాలం కావడం వల్ల, ఇప్పటికైనా మిషన్ భగీరథ ఉన్నతాధికారులు స్పందించి శుద్ధమైన మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేసి అంగడిపేట ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడాల్సిందిగా గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# ఖమ్మం కలెక్టరేట్ ముందు ఐఎఫ్‌టీయూ ధర్నా




**ఖమ్మం, (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో ప్రదర్శన చేపట్టి అనంతరం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం జరిగిన సభకు జిల్లా అధ్యక్షుడు షేక్ సుభహాన్ అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి ఐ.వెంకన్న మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. తెలంగాణలో ఈ కోడ్‌లను అమలు చేయవద్దని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఇతర కార్మిక సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కార్మికులకు 13 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం అన్యాయమని, వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలను పర్మినెంట్ చేయడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమయానికి వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం మార్చి 23న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌని మోహన్ రావు, గుగులోత్ పటేల్, బోడ నాగేశ్వరరావు, మాధవరావు శిరోమణి, పారిజాతం, లక్ష్మీమణి, పద్మ, డీమార్ట్ రాజు, సైదారావు, నాగేశ్వరరావు, శ్రీను, అశోక్, దాట్ల వీరస్వామి, దేవదాస్, రమేష్, రవి, మధు, బీబీ నాంచారి, లత, విజయ, బూలి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు.ఇలాంటి డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రాలదోలాల్సిన, తొలగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. యువత డ్రగ్స్ కు బానిస అయ్యి తమ బంగారు భవిష్యత్తును ఎలా నాశనం చేసుకుంటున్నారు సోదాహరణంగా వివరించారు, ముఖ్యంగా యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు, డ్రగ్స్ మహమ్మారి వల్ల కలిగే నష్టాలను వివరించారు తప్పులు చేసే వారిని గుర్తించి నేర రహిత సమాజాన్ని నిర్మూలించాలని అన్నారు. దీనికోసం పోలీసులతో భాగస్వామ్యమై డ్రగ్స్, గంజాయి కి సంభందించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు.చాలా మంది యువత చెడు అలవాట్లకు గురవుతున్నారనీ,పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలి, తప్పుడు మార్గంలో వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు మందలించాలి అన్నారు. ప్రేమ ఆకర్షణలకు లోనై పిల్లలు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అని తెలిపినారు.అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి. తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టాత్మకంగా అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అన్నారు.

గ్రామ ప్రజలు రహదారి వినియోగంలో జాగ్రత్తగా ఉండాలి అని కోరారు.నేడు మహిళలను గౌరవించే, పూజించే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు.మహిళలను గౌరవించాలి అని కోరారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. షి టీమ్స్, పోలీస్ భరోసా టీం పని చేస్తున్నాయి అన్నారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయనీ, మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం ప్రజలకు ఆట పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రసన్న కుమార్, గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, తుంగతుర్తి, మందిరాల, నూతనకల్ ఎస్సైలు క్రాంతి కుమార్,ఎం వీరయ్య,నాగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్,పోలీసు సిబ్బంది, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, విద్యార్థులు,వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకానికి పక్కింటి అడ్డంకులు

## న్యాయం కోసం కలెక్టరేట్ మెట్లెక్కిన బాధితురాలు

**మర్రిగూడ, మార్చ్ 16 (జనంసాక్షి)**
పేదల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'గృహలక్ష్మి' పథకం ఆ మహిళకు వరమైతే.. పక్కింటి వారి కక్షపూరిత చర్యలు శాపంగా మారాయి. అధికారులు ఇల్లు మంజూరు చేసినా, నాలుగు నెలలుగా నిర్మాణం సాగనివ్వకుండా అడ్డుపడుతున్నారంటూ బాధితురాలు ఈద రేణుక భర్త ఈద కాశయ్య కలెక్టర్ మరియు ఎస్పీకి ఫిర్యాదు చేశారు.బాధితురాలు రేణుక తెలిపిన వివరాల ప్రకారం తనకు ప్రభుత్వం నుంచి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు మంజూరైంది. పనుల ప్రారంభానికి అంతా సిద్ధం చేసుకున్న తరుణంలో, ఆమె ఇరుగుపొరుగు వారైన ఈద వెంకటమ్మ ఈద రాములు, ఈద రాణి గత నాలుగు నెలలుగా ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు. ఎటువంటి కారణం లేకుండా నిర్మాణ పనులను ఆపివేయించడం, కూలీలను భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని బాధితురాలు వాపోయింది.స్థానిక స్థాయిలో అధికారులను, పోలీసులను ఆశ్రయించినప్పటికీ తనకు ఎక్కడా న్యాయం జరగలేదని, అందుకే గత్యంతరం లేక జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీని కలిసి తన గోడును వెళ్లబోసుకున్నానని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.ప్రభుత్వం మాకు ఇల్లు ఇచ్చినా, కట్టుకోనివ్వకుండా మమ్మల్ని మానసికక్షోభకు గురిచేస్తున్నారు. ఒకవైపు అప్పులు తెచ్చి నిర్మాణం మొదలుపెడితే, పక్కింటి వారు అక్రమంగా అడ్డుకుంటూ మా జీవితాలతో ఆడుకుంటున్నారు.



ఉన్నతాధికారులు స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి." అని ఈద రేణుక డిమాండ్ చేశారు.

# మాడుగులపల్లి రెవెన్యూలో 'మట్టి' మాయాజాలం మాఫియాకు అధికారుల అండదండలు?

**మాడుగులపల్లి, మార్చి 16 (జనంసాక్షి):**
ప్రభుత్వ భూములను, సహజ వనరులను కాపాడాల్సిన కంచె చేను మేసిన చందంగా మారింది మాడుగులపల్లి మండల రెవెన్యూ యంత్రాంగం తీరు ఆగమోత్కూరు రెవెన్యూ పరిధిలో సాగుతున్న అక్రమ మట్టి మాఫియా పై స్థానిక విలేకరులు సాక్ష్యా ధారాలతో సహా తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి సమాచారం అందించినా, వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**విలేకరుల సమాచారానికి విలువ లేదా?**

ఆగమోత్కూరులో యథేచ్ఛగా సాగుతున్న తవ్వకాలను గమనించిన స్థానిక విలేకరులు, బాధ్యతాయుతంగా రెవెన్యూ సిబ్బందికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. తవ్వకాలు జరుగు తున్న ప్రాంతం, తరలిస్తున్న వాహనాల వివరాలను అందించినా.. అధికారులు మాత్రం చూస్తాం వెళ్తాం అంటూ కాల యాపన చేయడం గమనార్హం. విలేకరులు సమాచారం ఇచ్చిన వెంటనే చర్యలు తీసుకోవాల్సింది పోయి, మాఫియాకు తప్పించుకునేలా సమయం ఇస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**సిబ్బందికి మట్టి వాటాలు అందుతున్నాయా?**

తహసీల్దార్ కార్యాలయంలోని కొందరు కిందిస్థాయి సిబ్బందికి మట్టి మాఫియాతో చీకటి ఒప్పందాలు ఉన్నాయని స్థానికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.
సమాచారం లీక్ విలేకరులు అధికారులకు ఫిర్యాదు చేసిన కొద్దిసేపటికే, తవ్వకాలు జరుపుతున్న ప్రాంతంలో వాహనాలు మాయమవ్వడం చూస్తుంటే, కార్యాలయం నుండే మాఫియాకు లైన్ క్లియర్ సమాచారం అందుతోందని అర్థమవుతోంది. తవ్వకాలు జరుగుతున్నా తమకేమీ తెలియనట్లు నటిస్తున్న సిబ్బంది తీరుపై విలేకరులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాస్వామ్య నాలుగో స్తంభానికే దిక్కులేకపోతే ఎలా?**

సమాజంలో జరుగుతున్న అక్రమాలను వెలికితీసే విలేకరుల మాటకే విలువ ఇవ్వని ఈ కార్యాలయం, సామాన్య ప్రజల ఫిర్యాదులను ఏ మేరకు పట్టించుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడుతున్నా, అధికారుల జేబులు నిండుతుండటంతోనే ఈ మౌనం వహిస్తున్నారా? అని ఆగమోత్కూరు ప్రజలు మండిపడుతున్నారు.

**కలెక్టర్ దృష్టి సారించండి!**

మాడుగులపల్లి తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తీరుపై సమగ్ర విచారణ జరిపించా లని, అక్రమ మట్టి రవాణాకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆగమోత్కూరు భూములను మాఫియా కోరల నుండి కాపాడాలని కోరుతున్నారు.




# నాణ్యమైన వైద్య సేవలను అందించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన వేద కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ప్రారంభించారు. హాస్పిటల్ లోని వివిధ ప్రధాన విభాగాలను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో గొప్పదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలందించాలని అన్నారు.ఆధునిక వైద్య సదుపాయలతో హాస్పటల్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు.అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ గుర్రం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వేద హాస్పిటల్ నందు యూరాలజీ, నెఫ్రాలజీ,డెంటల్, జనరల్ మెడిసిన్, స్పైన్ సర్జరీ, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ విభాగంలో వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు,డాక్టర్ సాయి కుమార్ రెడ్డి, డాక్టర్ ప్రవళిక రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



**భూదాన్ పోచంపల్లి, మార్చి 16 (జనంసాక్షి) :**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భూదాన్ పోచంపల్లి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జాలాల్ పూర్ గ్రామంలోని కస్తూరిబా బాలికల పాఠశాల, దేశ్‌ముఖి గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావ్ పూలే బాలుర కళాశాలలో సోమవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌ను జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రామకృష్ణ సందర్శించి విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ స్వాతి (గైనకాలజిస్ట్), డాక్టర్ వెంకటేశ్వర్లు (పీడియాట్రీషియన్), డాక్టర్ స్వప్న (ఆప్తమాలజిస్ట్), డాక్టర్ శ్రీలక్ష్మి (డెంటల్ స్పెషలిస్ట్), డాక్టర్ దీపక్ (ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్) పాల్గొని విద్యార్థులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, జలాల్ పూర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం డాక్టర్ రంజిత్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ అరుంధతి, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్ బాబు, అనురాధ, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# చండూరు పట్టణ బంద్‌కు గంగిడి మనోహర్ రెడ్డి పిలుపు

**చండూరు, మార్చి 16 (జనంసాక్షి)**
మునుగోడు నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి మంగళవారం రోజు చండూరు పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. పట్టణంలో చోటుచేసుకున్న అవాంఛనీయ సంఘటనలను నిరసిస్తూ... శాంతిభద్రతలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.చండూరు పట్టణంలో ఆదివారం రోజు జరిగిన ఘర్షణలకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు.చట్ట ప్రకారం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ ప్రజలు, వర్తకులు మరియు పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని, చండూరులో శాంతిని నెలకొల్పేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## శ్రీ కుర్మేడు ముత్యాలమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజలపై వుండాలి

**చింతపల్లి, మార్చి 16(జనంసాక్షి)**
శ్రీ కుర్మేడు ముత్యాలమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు .చింతపల్లి మండలం కుర్మేడు గ్రామం లో ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్ పాల్గొని ఆయన మాట్లాడుతూ కన్నుల పండువగా నిర్వహించే ఈ జాతర మహోత్సవం లో పాల్గొన్నారు. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సు లతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా మెలగాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చెన్నమ్మ లాలయ్య, మాజీ ఎంపీటీసీ శ్వేత శ్రీ శైలం గౌడ్,అండేకర్ అశోక్,సాగర్ రావు,నాదిరి రమేష్, కేతావత్ కిషన్ నాయక్, బీమ య్య, శ్రీకాంత్,నాదిరిశ్రీశైలం, జైపాల్ నాయక్,మోతీరాం,చిన్ను తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

### కలెక్టరేట్ లో వివిధ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కలెక్టరేట్ లో సి సెక్షన్, జిల్లా కోశాధికారి కార్యాలయం, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, ఎన్ఐసి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, హౌసింగ్ కార్యాలయం, తదితర ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయాలు పరిశుభ్రంగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఫైల్స్, పిఆర్ రిజిస్టర్, హాజరు పట్టికను పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నాయో లేదో అని తనిఖీ చేశారు.అన్ని కార్యాలయాల ఫైల్స్ సక్రమంగా క్రమ పద్ధతిలో ఉండాలని అన్నారు. కార్యాలయాలు పరిశుభ్రంగా ఎలాంటి చెత్తాచెదారం లేకుండా ఉండాలని, హాజరు, పిఆర్ రిజిస్టర్లు, కార్యాలయాల ఫైల్స్ సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు.ప్రతి కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

### సీఐటీయూ రొండి శ్రీనివాస్ డిమాండ్



**మాదుగులపల్లి, మార్చి 16(జనంసాక్షి):**
మాదుగులపల్లి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ అధికారి సంగీత కి యూనియన్ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలలో నూతన పాలక వర్గాలు వచ్చినప్పటి నుండి కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన పాలకవర్గాల్లో కూడా కింది స్థాయి నుండి వచ్చిన వారు ఉన్నారని, కార్మికుల కష్టాన్ని గుర్తించకపోవడం శోచనీయమని అన్నారు. గతంలో ఎందరో పాలకులు పరిపాలన చేసినా, ఏనాడూ కార్మికుల పొట్ట కొట్టే ప్రయత్నం చేయ లేదని గుర్తు చేశారు. కార్మికుల కడుపు కొట్టిన ఏ పాలకవర్గం కూడా నిలబడ్డ చరిత్ర లేదు అని ఆయన హెచ్చరించారు. వెంటనే పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకుని, పెండింగ్లో ఉన్న వేతనాలను కార్మికులకు అందేలా చూడాలని కోరారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రేపు నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని కార్మికు లందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షులు కొండేటి నరసింహ, మండల కార్యవర్గ సభ్యులు కొలగొట్ల రాజశేఖర్, వెంకన్న, వెంకటయ్య, రవి, నాగరాజు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## యరుగండ్లపల్లి గ్రామం సంఘ బంధం భవన నిర్మాణానికి శంకుస్థాపన



**మర్రిగూడ,మార్చ్ 16(జనం సాక్షి)**
మర్రిగూడ మండలంలోని యరుగండ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ సంఘం (వివో) భవన నిర్మాణానికి సోమవారం యరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ , పంచాయితీ కార్యదర్శి ,వార్డుమెంబర్లు , పిఏసిఎస్ డైరెక్టర్ , వివో లు ,మాజీ ప్రజాప్రతినిధులు , గ్రామపెద్దలు , యువకులు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి ఫిర్యాదులు తక్షణం పరిష్కారం చేయాలి

### దివ్యంగులకు,వృద్దులకు నెలలో చివరి శనివారం ప్రత్యేక ప్రజా వాణి: కలెక్టర్ బి.చంద్ర శేఖర్



రంజాన్ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున రంజాన్ తోఫాల పంపిణీ, ఇఫ్తార్ ఏర్పాటుకు సంబంధిత శాసనసభ్యుల సమ్మతి తో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ నెల 22, 23 తర్వాత రబీ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నందున మిల్లుల టాగింగ్ ,గ్రామ పంచాయతీల వారీగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరోసారి పరిశీలించి ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ కొరత లేకున్నప్పటికీ ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ,అయితే రెడ్కో తరఫున ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రస్తుతం డొమెస్టిక్ సిలిండర్లు 21 రోజుల నుంచి 45 రోజుల్లోపు సరఫరా చేయడం జరుగుతున్నదని, బ్లాక్ మార్కెటింగ్ చేయడం, డొమెస్టిక్ సిలిండర్లు వాణిజ్య పరంగా వినియోగించడం నేరమని, హాస్టల్లు, పాఠశాలల్లో ఎల్పిజి గ్యాస్ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

జనవరి, ఫిబ్రవరి మాసాలలో మండల ప్రత్యేక అధికారులు హాస్టళ్ల తనిఖీ సందర్భంగా గుర్తించిన అంశాలన్నింటిని నివేదిక సమర్పించాలన్నారు.ప్రజాపాలన -ప్రగతిప్రాణాళిక అమలులో భాగంగా ఈనెల 6 నుండి 15 వరకు పరిశుభ్రత ,ఫైళ్ల పరిష్కారం చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి జిల్లా అధికారులందరూ వివరాలను స్ప్రెడ్ సీట్లో నివేదిక సమర్పించాలన్నారు.

ఏప్రిల్ 2 న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించనున్న దృష్ట్యా ప్రతి అధికారి వారి శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీ వారిగా లబ్ది పొందిన లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవోలకు నివేదికలను సమర్పించాలని, ఈ నివేదికలను గ్రామసభలలో చదివి వినిపించాలని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్లు బయో మైనింగుకు చర్యలు తీసుకోవాలని , బయో మైనింగ్ కింద పనులు ప్రారంభించేందుకు ఇది వరకే ఏజెన్సీలను నిర్ణయించడం జరిగిందని, ఏజెన్సీలకు అవసరమైన స్థలం, నీరు, ఇతర సదుపాయాలను ఈ వారంలోగా కల్పించాలన్నారు. నగర అభివృద్ధికి గతంలో ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీ 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి పనుల వారిగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ- వేస్ట్ కింద తీసివేసిన ఈ- వేస్ట్ వివరాలను, అలాగే ఫైల్ మేనేజ్మెంట్ కు సంబంధించి క్లోజ్ చేసిన ఫైళ్ల నివేదిక ఇవ్వాలన్నారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.కాగా ఈ సోమవారం రెవెన్యూకు 60 ఫిర్యాదులు, జిల్లా అధికారులకు 45 ఫిర్యాదులు వచ్చాయి.

## పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

**హాలియా, మార్చి 16 జనం సాక్షి:**
స్వరాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని. ఆయన సేవలు చిరస్మరణీయం అని హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం హాలియాలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే సంకల్పంతో నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగస్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి వాసులు, నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీదళ్ల లింగయ్య, అనుముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరమళ్ల కృష్ణయ్య, సాయిబాబా గుడి అధ్యక్షుడు తేలపోలు శేఖర్, హాలియా కిరాణా సంఘం అధ్యక్షుడు చిట్టిపోలు శ్రీనివాసులు, హాలియా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాసు కొత్త మాస్ శ్రీనివాసు, కొండూరు శోభన్ బాబు, కొండూరు వెంకటేశ్వర్లు, యాద ఈదయ్య, పాంపాటి వెంకటేశం, పాంపాటి శ్రీనివాసు మంచుకొండ వెంకటేశ్వర్లు , గార్లపాటిమహేష్, పి. శ్రీనివాసులు, చిదళ్ళ రాంబాబు వాసవి సంఘం అధ్యక్షుడు కేసా శేఖర్, గందె మహేష్, వనిత సంఘం అధ్యక్షురాలు నిర్మలాదేవి, ఝాన్సీ, ఐదవ వార్డు సభ్యురాలు చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటివద్దే నుండే ఎఫ్ఐఆర్ నమోదు ఎస్ఐ పరమేష్



**మేళ్లచెరువు, (జనంసాక్షి):**
మండలంలోని మేళ్లచెరువు గ్రామంలో బాధితురాలు వద్ద ఫిర్యాదు స్వీకరించి అక్కడే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశామని ఎస్సై పరమేష్ తెలిపారు. సోమవారం ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మేళ్లచెరువులోని మొర్రి మేకల మల్లమ్మ వయస్సు 55 సంవత్సరాలు అను మహిళ తన ఇంటి నుండి బయలుదేరి ఊరికి వెళుతున్న క్రమంలో, అదే గ్రామానికి చెందిన మొర్రి మేకల వీరయ్య, అతని భార్య మొర్రి మేకల సోమమ్మ ఇద్దరు కలిసి ఫిర్యాదిని అడ్డగించి ఆమెపై దాడి చేయడానికి ప్రయత్నించి ఇష్టం వచ్చినట్లుగా వారు మాట్లాడగా ఆమె అక్కడి నుంచి వెళ్ళింది. దీనిపై సమాచారం అందుకున్న మేళ్లచెరువు ఎస్ఐ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని బాధితురాలు వద్ద పిర్యాదు స్వీకరించి అక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఎఫ్ఐఆర్ ప్రతిని బాధితులకు అందజేశారు. ఇంటివద్ద నుండే ఎఫ్ఐఆర్ కార్యక్రమం ద్వారా బాధితులకు సత్వర పోలీసు సేవలు అందిస్తున్నామని ఎస్ఐ పరమేష్ తెలిపారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలి

**○ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి**
**○హుజూర్ నగర్ సిఐ చరమందరాజు**



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని మంచి ఫలితాలు సాధించాలని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రక్షణ పరమైన అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగానే సోమవారం పట్టణంలోని తెలంగాణ రెసిడెన్షియల్ మైనారిటీ మహిళ పాటశాల నందు హుజూర్ నగర్ ఎస్సై మోహన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు చట్టాల గురించి సత్ప్రవర్తన గురించి లక్ష్యాల గురించి వివరించామన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కష్టపడి చదువుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని అన్నారు. వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదవాలని పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా, రోడ్డు ప్రమాదాలకు గురవకుండా విద్యార్థులు తల్లిదండ్రులను, సమాజంలో ఉన్న వ్యక్తులను చైతన్య పరచాలని కోరారు. ప్రతి ఒక్కరికి సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులకు తెలపడం వల్లనే సైబర్ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం నందు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ మోడల్ కాలనీలో ఇల్లు అందిస్తాం

**-లబ్ధిదారుల డ్రాఫ్ట్ మాత్రమే విడుదల చేశాం**

**-జాబితా పై అభ్యంతరాలు స్వీకరిస్తాం -ఆర్డీవో శ్రీనివాసులు**

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
అర్హులైన పేదలందరికీ మోడల్ కాలనీలో ఇల్లు అందిస్తామని ఆర్డిఓ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడల్ కాలనీ ఇండ్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారందరి పేర్లు పరిశీలిస్తామన్నారు. రెవెన్యూ అధికారులు శనివారం విడుదల చేసిన డ్రాఫ్ట్ జాబితాను పై అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. గతంలో అధికారులు విడుదల చేసిన జాబితా ఫైనల్ జాబితా కాదన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు స్వీకరిస్తున్నామని తెలిపారు. వారం రోజులపాటు అభ్యంతరాలు పరిశీలించి ఫైనల్ జాబితాను మళ్ళీ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. జాబితాలో అన్హరుల పేర్లు ఉంటే ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, తాసిల్దార్ బండ కవిత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**భువనగిరి టౌన్, మార్చి 16 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణను భువనగిరి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవరంగుల కవిత మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరిగింది. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మతో కలిసి కవిత స్వర్ణను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దేవరంగుల కవిత మాట్లాడుతూ ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర మహిళల సమస్యల పరిష్కారానికి ఆమె నేతృత్వంలో పనిచేస్తామని తెలిపారు. అలాగే మహిళా కాంగ్రెస్‌లో పని చేస్తున్న కార్యకర్తలకు ప్రభుత్వం, పార్టీ మరియు ఎన్నికలలో తగిన గుర్తింపు కల్పించేందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని నూతన అధ్యక్షురాలిని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామాక్షి, శారద, రేణుక, శోభ తదితరులు పాల్గొన్నారు.

## పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

**సూర్యాపేట (జనంసాక్షి):**
తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైదిక బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు మంత్రమూర్తి శంకరమూర్తి, కార్యదర్శి పులి అచ్యుతరామ శర్మల ఆధ్వర్యంలో దూపదీప నైవేద్య అర్చక సంఘ రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మల చేతుల మీదుగా నూతన పంచాగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం సభ్యులు,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి: సీఐ నరసింహారావు

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం**

**నూతనకల్ మార్చి16( జనంసాక్షి)**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై వివరాలు తెలియజేశారు ఈ సందర్భంగా సోమవారం సీఐ నరసింహారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి ప్రయాణికులు నిర్లక్ష్యం చేస్తూ ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వారు అన్నారు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై జాగ్రత్తగా ఉండి ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఎస్సై నాగరాజు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అధిక వేగంతో వాహనాలు నడపకూడదని చెప్పారు మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు నియమాలను పాటించడం ద్వారా



మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రయాణికులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక నిఘా కెమెరా వంద మంది రక్షకభటులతో సమానం

**వృత్త నిరీక్షకులు (సిఐ) నవీన్ కుమార్**



**గుర్రంపోడు: మార్చి 16 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండల బొల్లారం గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా, నేరాల నియంత్రణ కోసం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని రక్షకభట నిలయ అధికారులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామంలో వెలగపురి కర్ణాకర్ రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సామాజిక నిఘా నేత్రాలను (కెమెరాలను) కొండమల్లెపల్లి వృత్త నిరీక్షకులు (సి.ఐ) నవీన్ కుమార్, గుర్రంపోడు ఉప నిరీక్షకులు (ఎస్.ఐ) వెంకన్న సోమవారం ఘనంగా ప్రారంభించారు. వంద మంది రక్షకభటులతో సమానం:ఈ సందర్భంగా వృత్త నిరీక్షకులు నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ.. నేటి కాలంలో నేరాల పరిశోధనలో నిఘా నేత్రా లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. “ఒక నిఘా కెమెరా వంద మంది రక్షకభటులతో సమానం” అని, గ్రామంలో ఏ చిన్న అవాంఛనీయ సంఘటన జరిగినా ఈ యంత్రాల ద్వారా నిందితు లను త్వరగా పట్టుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యం గా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాల నివారణకు ఈ నిఘా నేత్రాలు ఎంతో దోహదపడతాయని ఆయన వివరించారు. గ్రామస్తుల సహకారం అభినందనీ యం గ్రామ రక్షణ కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిఘా వ్యవస్థ ఏర్పాటుకు సహకరించిన బొల్లారం గ్రామస్తులను ఉప నిరీక్షకులు వెంకన్న ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి గ్రామం లోనూ ఇలాగే ప్రజలు, రక్షకభట శాఖ సమన్వయంతో నిఘా యం త్రాలను ఏర్పాటు చేసుకుంటే నేరరహిత సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, రక్షకభట సిబ్బం ది మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసి నందుకు గ్రామ ప్రజలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ వెలగపూరి రాంబాబు రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై దాడి.. ప్రజాస్వామ్యంపై దాడి

## బీజేపీ చర్యలను తీవ్రంగా ఖండించిన తుంగతుర్తి కాంగ్రెస్ నాయకులు



**తుంగతుర్తి, మార్చి 16(జనంసాక్షి)**

దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంపై బీజేపీ నాయకులు చేసిన దాడిని తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రం లోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుంగతుర్తి పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ఒక దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు ఎమ్మెల్యే మందుల సామెల్ పై మతం రంగు అంటగడుతూ ఆయన ఇంటిపై బిజెపి నాయకులు కోడిగుడ్లతో దాడి చేసిన ఘటన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఎమ్మెల్యే హిందూ మతాన్ని గాని హిందూ ధర్మాన్ని గాని ఎక్కడ కించపరిచినట్టు మాట్లాడలేదని, కేవలం బ్రాహ్మణులు సంస్కృతంలో దీవించే వాక్యలు అర్థం కాని రీతిలో ఉన్నాయని తన అబి .ప్రాయాన్ని చెప్పారని అన్నారు. ఆదివారం గాంధీ భవలంలో పత్రికా సమావేశం నిర్వహించి బ్రాహ్మణుల మనోభావాలు కించపరిచినట్లుగా అనిపిస్తే దానికి వివరణ కూడా ఇవ్వడం జరిగిందని తాను మాట్లాడిన మాటలు పొరపాటు అనిపిస్తే అపాలజీ చెప్పారని అన్నారు. అయిన ప్పటికీ కొంతమంది బిజెపి నాయకులు దళిత ప్రజా ప్రతినిధిపై దాడి చేయడం అనేది అత్యంత దుర్మార్గమైన చర్య అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ కారునిపై కక్ష సాధింపు చేస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన దళిత ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచినట్టేనని అన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో శాంతి భద్రత లకు ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. దళితులపై జరుగుతున్న దాడులను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. దళిత నాయకు లపై కవ్వింపు చర్యలకు పాల్పడితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దళిత సంఘాలు అందరూ ఏకమై బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో తుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంబాబు, సర్పంచ్ లు దాసరి రేణుక శ్రీను, మిర్యాల శ్రీను. సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ కాస్ట్రో, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ వీరబోయిన గంగరాజు యాదవ్, టౌన్ కాంగ్రెస్ నాయకులు బొంకూరి నాగయ్య, మల్లెపాక సుమన్, కొండ పరశురాం, అందె పర్శరామ్, తడక మల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై కిసాన్ మోర్చా ధర్నా

**భూదాన్ పోచంపల్లి, మార్చి 16 (జనంసాక్షి):**

భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, 24 గంటల కరెంట్ అందించాలని, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి, అధికార ప్రతినిధి గూడూరు నరోత్తం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి, జిల్లా నాయకులు చొక్కా రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చెక్క కృష్ణ, బీజేపీ మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాహెష్, జిల్లా చేనేత నాయకులు గంజి బసవలింగం, పల్లికాడి బసవయ్య, వార్డ్ కౌన్సిలర్ శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్, చెరుకు వెంకటేశం, ముద్దం హరీష్ యాదవ్, సీత మణికంఠ మానస, జంగారెడ్డి, రామిడి యాదిరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ నరసింహ, బోదాసు మల్లేశం, తండా రమేష్ గౌడ్, జిల్లా మాజీ కార్యదర్శి ఎన్నాం శివకుమార్, బైరు వెంకటేశం, బీజేవైఎం నాయకులు చంద్ర వాసు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేద కుటుంబాల అందరికీ న్యాయం చేయాలి



- ✧ **సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికలో లోపించిన పారదర్శకత**
- ✧ **ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి**
- ✧ **బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్**

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**

అర్హులైన నిరుపేద కుటుంబాల అందరికీ తగిన న్యాయం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వాస్తవంగా అర్హులైన నిరుపేద కుటుంబాల అందరికీ తగిన న్యాయం చేసి, ఇళ్లను మంజూరు చేయాలని ఆర్డిఓ కార్యాలయం ఎదుట పేద ప్రజలు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద శ్రీ సీతారామచంద్రస్వామి మోడల్ కాలనీ పేరుతో నిర్మిస్తున్నటువంటి ఇళ్లలో ప్రభుత్వం వారు 805 మంది లబ్ధిదారుల జాబితాను ప్రకటించారు. ఈ ప్రకటిం చినటువంటి జాబితాలో అనర్హులకు, ఆస్తులు ఉన్నవారికి, వేరే చోట ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పొలాలు ఉన్నవారికి, స్థానికంగా లేనివారికి, వ్యాపారస్తులకు పెద్దపీట వేశారని అన్నారు. నిజమైన ఇండ్లు లేని, సంవత్సరాల నుంచి కిరాయి ఇండ్లలో ఉంటూ కిరాయిలు కట్టుకుంటూ ఉండేటువంటి కుటుంబాలకు అన్యాయం చేశారని తెలిపారు. అదేవిధంగా ప్రకటించిన జాబితాలో పూర్తిస్థాయిలో అవకతవకలు జరిగాయని వారికి అవకాశం ఉన్నవారికి వారికి, అవసరం పడే వారికి మాత్రమే జాబితాలో చోటు కల్పించారని, పూర్తిస్థాయిలో అధికారులు నిర్లక్ష్యం వహించి క్షేత్రస్థాయిలో సరైన అవగాహన లేనటువంటి వారిపై ఆధారపడి ఈ విధంగా జాబితాను రూపొందించారని, దీనిని వెంటనే సవరించాలని ఆక్షేపించారు. అదేవిధంగా ఆర్డీవోతో మాట్లాడుతూ జాబితాను సవరించి నిజమైన అర్హులకు ఇళ్ళను కేటాయించే విధంగా ప్రయత్నం చేయాలని, మళ్ళీ ఒకసారి ఎంక్వయిరీని నిర్వహించాలని వారిని కోరారు. ఈ ఇండ్ల ఎంపికలో గనక అర్హులకు కాకుండా అనర్హులకు ఇండ్లను ప్రకటించితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజులలో బాధిత ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బెల్లంకొండ నరేష్ గౌడ్, సోమగాని ప్రదీప్, నాగరాజు, పిల్లి నాగేశ్వరరావు, కొప్పెర సాయిరాం, పైడిమర్రి విజయ్, మురళి, పులి నరసింహారావు, చుక్క హరిష్, బాధితులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో నాంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన

## వంట గ్యాస్ ఇబ్బందులు ముమ్మాటికి మోడీ ప్రభుత్వ వైఫల్యమే: అంజయ్య చారి



**నాంపల్లి,మార్చి 16 (జనంసాక్షి)**

ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం, బిజెపి ప్రభుత్వం విధాన వైఫల్యాల వలన పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను వ్యతిరేకిస్తూ మార్చి 16న మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నందు సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో పాల్గొని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెరిగిన గ్యాస్ ధరలు, తగ్గిన గ్యాస్ సరఫరాతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇందుకు మోదీ సర్కార్ విధాన వైఫల్యాలే కారణం. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డిజిల్, గ్యాస్ కొరత తీవ్రమైంది. మన దేశంలో పెట్రోలు గ్యాస్ ధరలకు కొరతలేదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలు అబద్ధమని బయట పరిస్థితి చూస్తే తెలిపోతుంది. గ్యాస్ సరఫరా తగ్గిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హోటల్లు మూతపడ్డాయి. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోవడం కారణం. అమెరికా యుద్ధోన్మాదం నశించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య,కోరే సత్తయ్య, గిరి స్వామి, బుషిపాక యాదయ్య ఉప సర్పంచ్,కానుగుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అనంతుల శ్రీనివాస్ గౌడ్ మాతృమూర్తి భిక్షమమ్మ మృతి పలువురు నాయకుల నివాళి



**నూతనకల్ మార్చి 16 ( జనంసాక్షి)**

మండలం పరిధిలోని మిర్యాల గ్రామ సర్పంచ్ అనంతుల శ్రీనివాస్ గౌడ్ మాతృమూర్తి అనంతుల భిక్షమమ్మ అనారోగ్య కారణంతో మృతి చెందారు ఈ సందర్భంగా సోమవారం మిర్యాల గ్రామంలో ఆమె పార్థివ దేహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,మిర్యాల గ్రామానికి చేరుకుని భిక్షమమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సర్పంచ్ అనంతుల శ్రీనివాస్ గౌడ్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని వారికి సాంత్వన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపల్లి వీరన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యాదవ్, ఇరుగు కిరణ్, గుణగంటి వెంకన్న, వేల్పుల వెంకటమల్లు, కనకటి పల్ల వెంకన్న, కనకట్ నగేష్, కాస శంకర్, రమేష్, కుటుంబ సభ్యులు మధు, శ్రీధర్, గ్రామ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.